నేడు యుటిఎఫ్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - కొత్తపేట

యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అమలాపురంలోని సర్ సివి.రామన్ స్కూల్లో చందనబ్రదర్స్ ఎదురుగా గల ప్రాంగణంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి వై.మురళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి హాజరయ్యేవారు 9490064546కు ఫోన్ చేసి ముందుగా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. రాజమహేంద్రవరానికి చెందిన జిఎస్ఎల్ ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలు అందిస్తారన్నారు. గుండె, క్యాన్సర్, న్యూరో, యూరాలజీ, గైనకాలజీ, ఆర్థో, ఇఎన్‌టి, కంటి, దంత సమస్యలు మొదలైన వ్యాధులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'ఉపాధి' నిర్వీర్యం తగదు

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల

కలెక్టరేట్ వద్ద ఉపాధి కూలీల ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం తగదని, ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. సమస్యలపై ఉపాధి కూలీలు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఉపాధిలో రెండు పూటల పనిని రద్దు చేయాలని, ఆన్‌లైన్ మస్తర్లు నిలిపేయాలని, పాత పద్ధతిలోనే మస్తలు వేయాలని, వంద రోజుల పూర్తయిన కుటుంబానికి ప్రభుత్వమే పని చూపాలని నినదించారు. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడారు. పనుల్లేని సమయంలో పేదలకు, నిరుద్యోగ యువతకు ఉపాధి పనులే దిక్కవుతున్నాయన్నారు. దీనికి నిధులను తగ్గించడం సరికాదన్నారు. రెండు పూటల పని వల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాతపద్దతిలోనే మస్తర్లు వేయాలన్నారు. ఉపాధి హామీ

జెసికి వినతిపత్రం అందిస్తున్న దడాల సుబ్బారావు, వెంకటేశ్వరరావు తదితరులు

చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్నేళ్లుగా కోనసీమలో భూస్వాముల చేతుల్లో ఉన్న కొబ్బరి చెట్లను ప్రభుత్వం సర్వే చేయాలన్నారు. వీటిని భూమిలేని వ్యవసాయ కార్మికులకు, దళితులకు పేదలకు పంచాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధిలో నిలిపేసిన సమ్మర్ అలవెన్సులు, పనిముట్ల అలవెన్స్‌లను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఉపాధి నిధులను దారి మళ్లించడం తగదన్నారు. జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, అధ్యక్షురాలు కుడిపూడి రాఘవమ్మ మాట్లాడారు. పొద్దు పొడవక ముందే పనికి వెళ్లి 11గంటలకు తరువాత ఇళ్లకు చేరుకుంటున్న కూలీలన చూసి పెత్తందార్లు చూడలేకపోతున్నారన్నారు. తట్టుకోలేక కూలీలపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఉపాధిచట్టం ఉంటే పెత్తందార్ల మాట చెల్లుబాటు కావట్లేదనే అక్కసుతో ఈ చట్టాన్ని రద్దు చేయాలని వారు పట్టుబడుతున్నారన్నారు. వీరికి తలొగ్గిన బిజెపి ప్రభుత్వం అనేక షరతులు పెట్టి కూలీలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. దీన్ని ఐక్యంగా వ్యతిరేకించాలన్నారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని జెసి ధ్యాన్‌చంద్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రన్, జిల్లా కమిటీ సభ్యులు జి.దైవవాణి, ,పాము బాలయ్య, ఐ.మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రతి అర్జీ పరిష్కారం

స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

స్పందనలో వచ్చిన ప్రతి అర్జీనీ అత్యంత నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో డిఆర్‌ఒ సిహెచ్.సత్తిబాబుతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిలో కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపారు. స్పందన కార్యక్రమం అనంతరం ఆయన అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యలకు అత్యంత ప్రాధన్యతనిస్తూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టిందన్నారు. స్పందనలో పరిష్కారమవ్వని సమస్యలను 1902కి కాల్ చేసి డైరెక్ట్‌గా ముఖ్యమంత్రికి విన్నవించే అవకాశం ఉందన్నారు. జిల్లా అధికారులే స్వయంగా పిటిషనర్ దగ్గరకి వెళ్లి పిటిషనర్ సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు వెళ్లడం కుదరకపోతే వారి తదుపరి కింది స్థాయి అధికారి వెళ్లేలా చూడాలన్నారు. గడువు తీరిన అర్జీలు పెండింగ్‌లో ఉంటే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సోమవారం నాటి స్పందనలో 171 అర్జీలు వచ్చాయన్నారు. స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో 'మిషన్ లైఫ్'పై జిల్లా అటవీ అధికారి ఎల్‌వి.ప్రసాద్‌రావు అధికారులకు వివరించారు. జెసి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరకూ కృషి చేయాలన్నారు. ప్రకృతి సంపదను పొదుపుగా వాడుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు తమ దినచర్యలలో సాధ్యమైనన్ని మార్పులు చేసుకుంటామని అధికారులతో జెసి ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ డెంగ్యూ డే సందర్భంగా గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ఎం.కమలకుమారి, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్‌ప్రసాద్, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ ఎ.జైపాల్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సాగర్, జిల్లా వ్యవసాయ అధికారి కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వాచ్‌మెన్ పోస్టుల భర్తీలో

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

ప్రభుత్వ పాఠశాలలో వాచ్‌మెన్ పోస్టుల భర్తీలో నిబంధనలు పాటించాలని, లేకుంటే ఉద్యమిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన జిఒలను సంబంధిత అధికారులే కాలరాస్తున్నారన్నారు. కాట్రేనికోన మండలం పల్లంకురు పంచాయతీ పరిధిలో సాపేవారిపల్లి హై స్కూల్ వాచ్‌మెన్ పోస్టును నిబంధనలు వ్యతిరేకంగా భర్తీ చేశారని హెచ్‌ఎం, పిఎంసిపై సోమవారం స్పందనలో సిఐటియు నాయకులు ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడారు. ఆరేళ్లపాటు స్కూలు అయాలుగా పనిచేస్తున్న వర్కర్లకు వేతనాలు లేకుండా ఉచిత సర్వీస్ అందించారన్నారు. సిఐటియు పోరాటం ఫలితంగా సిఎం దష్టికి తీసుకెళ్లామన్నారు. ఆ సమయంలో న్యాయం చేస్తామని తెలిపారు. మొదట ప్రాధాన్యతగా స్కూల్‌లో ఆయాలుగా పనిచేస్తున్న వారి భర్తలను వాచ్ మెన్‌గా నియమించాలని, రెండో ప్రాధాన్యత ఎక్స్ సర్వీస్ ఉద్యోగస్తులకు, మూడవ

ఫిర్యాదును అందిస్తున్న దుర్గాప్రసాద్

ప్రాధాన్యతగా పిఎంసి నిర్ణయం మేరకు వాచ్ మెన్‌ని నియమించాలని జిఒ విడుదల చేశారన్నారు. కాని సాపేవారిపల్లి హైస్కూల్లో ఈ జిఒకు వ్యతిరేకంగా పోస్టును భర్తీ చేస్తున్నారన్నారు. 14 ఏళ్లుగా ఈ హైస్కూల్లో పనిచేస్తున్న మంగాదేవి భర్తతో ఈ పోస్టును భర్తీ చేయాలన్నారు. జిఒ ప్రకారం నియామకం చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటలక్ష్మి, జి.అనంతలక్ష్మి, మంగాదేవి, సత్యవతి, రామలక్ష్మి, సుబ్బలక్ష్మి, జి.మంగాదేవి పాల్గొన్నారు.

ఘనంగా కాటన్ జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో సర్ ఆర్థర్ కాటన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాటన్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **రావులపాలెం** మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద కాటన్ విగ్రహానికి ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాస్, ఎంపిపి కర్రి లక్ష్మివెంకటనాగదేవి. వీర్రెడ్డి, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, గొలుగూరి మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** మండలం గుమ్మిలేరులో కాటన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గుమ్మిలేరు మెయిన్ రోడ్‌లో ఉన్న కాటన్ విగ్రహానికి సర్పంచ్ గుణ్ణం రాంబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈదల శ్రీనివాస్, రెడ్డి మాధవరావు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** సబ్ డివిజన్ కార్యాలయంలో కాటన్ జయంతిని నిర్వహించారు. వైసిపి రైతు విభాగం నాయకులు శ్రీనాథ్ రెడ్డి, ఇఇ పివి.రామకృష్ణ, డిఇ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు. **కె.గంగవరం** మండలం పామర్రు సచివాలయం వద్ద కాటన్ జయంతిని సర్పంచ్ వాసంశెట్టి సూరిబాబు

ఆలమూరు మండలం గుమ్మిలేరులో కాటన్‌కు నాయకుల నివాళి

ఆధ్వర్యంలో నిర్వహించారు. **కపిలేశ్వరపురం** మండలంలోని టేకి, అంగర, కపిలేశ్వరపురం, తాతపూడి, వల్లూరు, తదితర గ్రామాల్లో కాటన్ జయంతిని నిర్వహించారు. కపిలేశ్వరపురం పంచాయతీ సమీపంలో కాటన్ విగ్రహానికి సర్పంచ్ సాకా శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచారు. కాటన్ విగ్రహ వ్యవస్థాపకులు కోసెట్టి వెంకట్రావును సన్మానించారు. **ఆత్రేయపురం** మండలం లొల్ల లాకులు వద్ద కాటన్ విగ్రహానికి, ఉచ్చిలి కాలువ రేవులో, బొబ్బర్లంక వద్ద విగ్రహాలకు రైతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు

ఘనంగా బండారు పుట్టినరోజు

ప్రజాశక్తి - ఆలమూరు

మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పుట్టిన రోజు వేడుకలు సోమవారం ములస్థాన అగ్రహారంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన అభిమానులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎండలు, వడగాడ్పులు ఉంటాయని చెప్పడం తప్ప పాలకులు, అధికారులు ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదన్నారు. బాటసారుల కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గానుగుల చిన్న, వెత్సా సుబ్బారావు, దొంగ భాస్కరరావు, బండి శ్రీను, అభిమానులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా ఎంఎల్‌సి ఇజ్రాయిల్ పుట్టిన రోజు

ప్రజాశక్తి - అమలాపురం, అమలాపురం రూరల్

ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర కుర్ని కరికాల భక్త కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల రమేష్ బాబు, అమలాపురం మండల కో-ఆప్షన్ సభ్యుడు మొసలి స్వర్ణన్‌రాజు, వైసిపి నాయకులు మామిళ్లపల్లి ఫణికుమార్ తదితరులున్నారు. అల్లవరం మండలం గోడిలో ఎంఎల్‌సి పుట్టినరోజు సందర్భంగా బొమ్మి నరసింహమూర్తి, మంగయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కొమరగిరిపట్నం బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జ్ఞాపికలు, నగదు పురస్కారాలు అందించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండలం వైస్ ఎంపిపి వి.గంగ, తిక్కిరెడ్డి శ్రీను, గునిశెట్టి చిన్న బాబు, పి.రమణ, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్తమూరులో పంటకోత ప్రయోగం

మండపేట : మండలంలోని అర్తమూరులో రైతులు మల్లిడి శ్రీనివాసరెడ్డి, తేతల అచ్చిరెడ్డి వరి పొలాల్లో శనివారం పంట కోత ప్రయోగాన్ని రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించారు. ఎంటియు 3626, 1121 రకాలు పంటలకు ఎకరాకు 38 నుంచి 49 బస్తాల దిగుబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

సంక్షేమ పాలనే జగన్ లక్ష్యం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం, ఆలమూరు

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే సిఎం జగన్ లక్ష్యమని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. నంగవరంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్, ఆయన తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు వంగా గిరిజా కుమారి, తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, ఎంపిడిఒ కెవిఎస్ గౌరీ కుమారి, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి,కార్యదర్శి పినిపే జయరాజు తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరించారు.

ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ సచివాలయం-1 పరిధిలో నిర్వహించిన గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల తీరుపై ఆరా తీవారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, నాయకులు రావాడ సత్తిబాబు, సర్పంచ్ నాతి లావణ్య కుమార్‌రాజా, ఉపసర్పంచ్ చల్లా సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి మండలం విలస పంచాయతీ బీరవారి పేటలో రూ.21 లక్షలతో కాలువపై నిర్మిస్తున్న కల్వర్ట్ నిర్మాణ పనులకు ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు సోమవారం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. అనంతరం అదే గ్రామంలో నూతనంగా వేసిన ఎలక్ట్రికల్ లైన్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, విలస సర్పంచ్ కుసుమలిల్లి మంగేష్కర్, సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు వారా జయసావిత్రి, నాయకులు తాటిపాక జోషికుమార్, మట్టపర్తి రామరావు, మిండగుడిటి రాంబాబు, వారా లక్ష్మీనరసింహం, గుత్తుల నాగబాబు పాల్గొన్నారు.

అన్నదాన నిధికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి అన్నదాన నిధికి రూ.లక్ష విరాళాన్ని ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామస్తులు నల్లా రామకష దంపతులు రూ.లక్ష విరాళం అందించారని ఇఒ సతీష్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించారు. స్వామి వారి చిత్రపటాలను బహూకరించారు.

అప్రెంటీస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మండపేట : ఐటిఐ విద్యార్థులు అప్రెంటీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ అప్రెంటీస్ అడ్వయిజర్ ఎంఎస్ఎన్.మూర్తి అన్నారు. సోమవారం స్థానిక ఎస్‌విపిఆర్‌ఎం ఐటిఐలో ఫిట్టర్, ఎలక్ట్రికల్ చదివిన విద్యార్థులకు అప్రెంటీస్ మేళాను వైష్ణవి విద్యా సంస్థల అధినేత కోనే వీర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేళాకు విచ్చేసిన మూర్తి మాట్లాడుతూ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఏడాదికి 500 మందికి అప్రెంటీస్ కల్పిస్తున్నామన్నారు. అభ్యర్థులకు సంస్థ స్టయిఫండ్‌తో పాటూ, కేంద్ర ప్రభుత్వం రూ.1500 అందిస్తుందన్నారు. ఆలమూరు మండలంలోని పినపళ్ల గ్రామంలో కృష్ణ ప్రభాస్ పేపర్ లిమిటెడ్ కంపెనీ ద్వారా అప్రెంటీస్ కల్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోనే హనుమంతరావు, రాంబాబు, పేపర్ మిల్లు జిఎం బ్రహ్మం, హెచ్‌ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

రామచంద్రపురం : రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ద్రాక్షారామలోని పరంజ్యోతి గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన సదస్సులో జట్టు సంఘం కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్మికులు, రైతుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ ప్రభుత్వం నేడు కార్మికుల రైతుల సమస్యను కష్టనష్టాలను పట్టించుకోవట్లేదన్నారు. యజమాన్యలు ఇచ్చే అరకొర కూలితో కార్మికులకు పొట్ట గడవడం లేదన్నారు. దీనిపై కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.భీమశంఖరం, కె.రాంబాబు, ఎస్.గంగరాజు, ఎన్.శ్రీను పాల్గొన్నారు.

రైల్వే ప్రాజెక్టు నిధులివ్వాలని 'జగనన్న కు చెబుతాం'

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ రైల్వే ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని, ఈ విషయం 'జగన్నన్నకు చెబుదాం' అనే కార్యక్రమంలో సిఎం దృష్టికి తీసుకెళ్లాలని కోనసీమ జెఎసి కన్వీనర్ వాసా దివాకర్ అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు కోనసీమ ప్రజాప్రతినిధులకు జెఎసి కార్యవర్గం విజ్ఞప్తి చేసినా ప్రయోజనం చేకూరలేదన్నారు. ఈ కార్యక్రమంలో కోనసీమ ప్రజానీకాన్ని కూడా కలువుకుని ఎక్కువ సంఖ్యలో ఫోన్ కాల్స్ వెళ్లేలా జనాన్ని చైతన్య పరచాలని జెఎసి నాయకులు బండారు రాము అన్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన కోనసీమ వాసులు నుంచీ ఫోన్ కాల్స్ వెళ్లేలా చూడాలని జెఎసి నాయకులు మంత్రిప్రగడ వేణుగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుర నరసింహమూర్తి, డాక్టర్ రాయుడు శ్రీరామచందరమూర్తి, రామకృష్ణ, సంసోను, వీర్ని గోపాలం, బార్ కౌన్సిల్ మెంబర్ సంసాని శ్రీనువాస్, అనిల్ పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో 89 మంది ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక వెంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన క్యాంపస్ డ్రైవ్‌లో 89 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినార్జిస్ ఫార్మా కంపెనీ, హెటిరో డ్రగ్స్ దివీస్ ల్యాబొరెటరీస్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర బహుళ జాతీ కంపనీలు పాల్గొన్నాయని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన 89 మంది విద్యార్థులను ప్రిన్సిపల్ కె.మనోహర్, ఎఒ కరాటం ప్రవీణ్, ఎమ్‌డి కె.శ్రావణ్‌దిలీప్, కళాశాల సిబ్బంది అభినందించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

నిబంధనలను ఉల్లంఘించిన రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని జెసి ధ్యానచంద్ర హెచ్చరించారు. సోమవారం ద్రాక్షారామ గ్రామలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో నిబంధనలు ఉల్లంఘించినట్లు ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత రైస్ మిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక విఆర్‌ఒలతో కలిసి మండలంలోని తోటపేటలో గల వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీని, చోడవరంలో బఫర్ గొడౌన్‌ను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ తేజేశ్వరరావు, సివిల్ సప్లయీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే పాలన

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

సచివాలయ వ్యవస్థ ద్వారా పాలన ప్రజల ఇంటివద్దకే చేరుతుందని సహకార శాఖ మంత్రి విశ్వరూప్ అన్నారు. నంగవరంలో రూ.38 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. సర్పంచ్, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను పారదర్శంగా అందిస్తున్నామన్నారు. మంత్రి తనయుడు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి వారి ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడుతున్న సిఎం జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, ఎంపిటిసి సభ్యులు వంగా గిరిజకుమారి, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, కార్యదర్శి పినిపే జయరాజు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను, డైరెక్టర్ రాయపురెడ్డి నాగు, సొసైటీ చైర్మన్ శిరంగు సత్తిరాజు,మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు, తహశీల్దార్ జె. వెంకటేశ్వరి, ఎంపిడిఒ కెవిఎస్.గౌరీకుమారి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించాలని వినతి

ప్రజాశక్తి - అంబాజీపేట

నదీ తీర గ్రామాలైన తొండవరం, వాకలగరువు గ్రామాల్లో నీటి ఎద్దడి దృష్ట్యా ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలని ఆయా గ్రామస్తులు సోమవారం స్పందనలో అధికారులకు వినతిపత్రాలను అందించారు. అంబాజీపేట వాకలగరువు ఆర్‌అండ్ బి రోడ్డు విస్తరణలో పైపులైన్ ధ్వంసం కావడంతో ఏడు నెలలుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని వారు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ, కలెక్టర్ గ్రామంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు వాకపల్లి కాశీవిశ్వనాథ్, ఏడిద నాగబాబు, పేరాబత్తుల రామ్మోహనరావు, పేరాబత్తుల కాసు, వి.వీరబాబు పాల్గొన్నారు.

జగనన్న లే-అవుట్ పనుల ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడలోని 2.30 ఎకరాల్లో జగనన్న లే అవుట్ పనులను సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, వైసిపి సీనియర్ నేత ద్వారంపూడి దొరబాబు, సొసైటీ చైర్మన్ తాడి మెహర్‌ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంతింటిఒ కల నెరవేరబోతుదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు టి.లక్ష్మీనారాయణరెడ్డి, కట్టా సత్యప్రసాద్, తమలంపూడి శ్రీనివాసరెడ్డి, టి.సత్యనారాయణరెడ్డి, డి.ఇంద్రారెడ్డి, కె.వెంకటరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, ఎ.సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఎదుర్లంక పంచాయతీ శివారు గణేష్‌నగర్‌లో ఒఎన్‌జిసి నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న బిసి కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులకు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఎంపిటిసి సభ్యులు రెడ్డి లక్ష్మీమాధురి, జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నమరాజుసత్యనారాయణరాజు, వైసిపి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకటపతిరాజు, కోరుకొండ సత్యనారాయణ, మోర్త చిన్నా, ముదునూరి కృష్టార్జునరాజు, మోర్త వీరరాఘవులు, కాటం సత్తిరాజు, చోడిశెట్టి సత్తియ్యనాయుడు, కెకె.వరప్రసాద్, చప్పిడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

వీటి కోసం కూడా ఆలోచించడం మంచిదేమో సార్..!!!

లోకేష్‌కు సంఘీభావంగా పాదయాత్రలు

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా జిల్లాలో ఆయనకు సంఘీభావంగా టిడిపి శ్రేణులు పాదయాత్రలను నిర్వహించాయి. **అమలాపురంలో** మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల అనందరావు ఆధ్వర్యంలో 7 కిలోమీటర్లు మేర పాదయాత్ర నిర్వహించారు. మెట్ల రమణబాబు స్వగహం నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, తెలుగు యువత నాయలకు

సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్న శ్యామ్ కుమార్

గోలకోటి చిన్నా, నల్లా మల్లి బాబు, ముత్యాల బాబి, చిల్లా జగదీశ్వరి, పెచ్చెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మండపేటలో** టిడిపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడారు. లోకేశ్ పాదయాత్రకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరం, జెడ్ మేడపాడు సర్పంచులు కంచర్ల చంద్రశేఖర్, పెదపాటి సత్తిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి పాల్గొన్నారు. **ముమ్మిడివరంలో** మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో పది కిలోమీటర్లు మేర పాదయాత్ర నిర్వహించారు. అమలాపురం పార్లమెంటరీ ఇంచార్జ్ గంటి హరీష్‌మాథూర్, నాయకులు గుత్తులు సాయి, చెల్లి అశోక్, గొల్లకోటి దొరబాబు పాల్గొన్నారు. **కొత్తపేట** మండలం వాడపాలెం నుంచి కొత్తపేట మీదుగా ఏడు కిలోమీటర్లు పాదయాత్రను బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అసెంబ్లీ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు సమక్షంలో షిర్డీ సాయిబాబా గుడి భారీ కేక్‌న కట్ చేశారు. తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాస్, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. **అంబాజీపేటలో** పి.గన్నవరం

అంబాజీపేటలో పాదయాత్ర నిర్వహిస్తున్న మాథూర్ తదితరులు

నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాథూర్, కో-కన్వీనర్ నామన రాంబాబు ఆధ్వర్యంలో పుల్లేటికుర్రు సెంటర్ నుంచి అంబాజీపేట సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్కలంక బుల్లియ్య, టిడిపి మండల ప్రదాన కార్యదర్శి గూడాల ఫణి, ఎంపిపి అంబటి భూలక్ష్మి, డివివి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** టిడిపి సీనియర్ నాయకులు పరమట శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ఎర్రవరం ఆర్‌అండ్‌బి రహదారిపై ఆదివారం మోటార్‌బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన యువకుడు ఉందూరు వెంకటరెడ్డి (19) కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత రెండు సంవత్సరాల క్రితం వెంకటరెడ్డి తండ్రి బుల్లబ్బాయి అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటినుండి ఆ కుటుంబానికి వెంకటరెడ్డి ఓ దుకాణంలో పనిచేసి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. రోడ్డు ప్రమాదంలో వెంకటరెడ్డి మతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. వెంకట్ రెడ్డి సోదరి, తల్లి, అమ్మమ్మ అతని సంపాదన మీదే ఆధారపడి జీవిస్తున్నారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

సిసి పుటేజీలో దొరికిన దొంగతనానికి పాల్పడిన వ్యక్తి

పట్టుకుంటే రూ.19వేల నజరానా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఘరానా దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఆచూకీ తెలిపిన వారికి రూ పదివేల నజరానా ఇవ్వడం జరుగుతుందని ప్రతిపాడు సిఐ కె కిషోర్ బాబు తెలిపారు. సిసి కెమెరా విజువల్స్‌లో ఇవ్వబడిన వ్యక్తి ఈ నెల 11న జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌పై భార్యాభర్తలను తన బుల్లెట్‌తో అనుసరించి వెనక కూర్చున్న భార్య మెడలోని బంగారు గొలుసు, నక్లెస్ లాక్కుని రాజమండ్రి వైపు వెళ్లాడు. దీంతో క్రింద పడ్డ భార్యాభర్తలు గాయాలు పాలయ్యారు. వ్యక్తిని గుర్తించి తమకు సమాచారం అందించిన వారికి రూ.10 వేల నజరానా ఇస్తామ న్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు. సమాచారం తెలిపినవారు 9440796530, 9440796570, 9440796508 నంబర్లకు చేసినచో బహుమతిని పొందాలని ఆయన కోరారు.

స్పందన అర్జీల నమోదు పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో నమోదు చేస్తున్న స్పందన అర్జీల ఆన్‌లైన్ ప్రక్రియను కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ సోమవారం వ్యక్తిగతంగా పరిశీలించారు. ప్రతీ ఒక్క దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి వివరాలు సంబంధిత సచివాలయ కార్యదర్శికి పంపాలని సూచించారు. ఈ విధానంలో చేస్తున్న ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇందుకోసం ఒక ఉద్యోగికి బాధ్యత పెట్టాలని, సంబంధిత సిబ్బంది క్షేత్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవడం ముఖ్యం అని ఆదేశించారు. వారి వెంట జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, టూరిజం ఆర్‌డి వి.స్వామినాయుడు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

భవానీ శంకర్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఇటీవల హత్యకు గురైన వైసిపి నాయకులు బూరాడ భవానీ శంకర్ కుటుంబ సభ్యులను గుడా మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కష్ణ సోమవారం పరామర్శించారు. సంజీవ నగర్‌లోని భవానీ శంకర్ నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భవానీ శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భవానీ శంకర్ భార్య, మాజీ కార్పొరేటర్ బూరాడ కృష్ణమాధురి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గన్ని వెంట టిడిపి నాయకులు మరుకుర్తి రవియాదవ్, మాజీ కార్పొరేటర్ గరగ పార్వతి, గరగ మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెదపళ్ల న్యూకాలనీ సమీపంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు సొసైటీ చైర్మన్ నెక్కంటి వెంకట్రాయుడు, సర్పంచ్ ఏడిద సత్యశ్రీమెహర్‌ప్రసాద్, వైసిపి గ్రామ అధ్యక్షుడు గొడవర్తి వెంకటేష్ సోమవారం భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ రూ.13 లక్షలతో దీన్ని నిర్మిస్తున్నామన్నారు. ప్రీస్కూల్ నిర్వహించేలా నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు నెక్కంటి పరిమళాదేవి, నాయకులు నెక్కంటి సూర్యప్రకాష్, మేడవరపు లక్ష్మణరావు, కంచర్ల గంగారావు, దొడ్డ సుబ్బారావు, దొడ్డ నాగమణి, పితాని గోపి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్ఐ సెట్‌లో వాసుకి ప్రతిభ

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురుకు చెందిన డాక్టర్ ధూళిపూడి వెంకటసత్యవాసుకి ఐఎన్ఐసెట్-2023లో 472వ ర్యాంకు సాధించిందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఈ నెల 13న ఈ ఫలితాలు వెల్లడయ్యాయి. ఇటీవల జరిగిన నీట్ పీజీ పరీక్షలో జాతీయ స్థాయిలో 2083వ ర్యాంకును సాధించిందన్నారు. విశాఖపట్నం గాయత్రి వైద్య కళాశాలలో ఆమె ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ఆమె స్వీయ శిక్షణలోనే ఈ రెండు ర్యాంకులు సాధించడం గమనార్హం. తండ్రి, దీప్తి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు డివివి.సత్యనారాయణ ప్రోత్సాహంతోనే ఈ ర్యాంకులు సాధించానని వాసుకి తెలిపింది. ఆమె తల్లి భ్రమరాంబ మామిడికుదురు మండలం లూటుకుర్రు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వాసుకిని పలువురు అభినందించారు.

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - మండపేట

మంత్రి పినిపే విశ్వరూప్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సమక్షంలో పట్టణానికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న పాలనపట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, కౌన్సిలర్ చిట్టూరి సతీష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వరకు భాస్కర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. బిఎ ఎకనామిక్స్, బీకాం జనరల్, బిఎస్‌సి మ్యాథమెటిక్స్, బిఎస్‌సి ఫిజిక్స్, బిఎస్‌సి కెమిస్ట్రీ, బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్, బిఎస్‌సి జువాలజీ, బిఎస్‌సి బోటనీ కోర్సులు చేసేందుకు విద్యార్థులు ఇంటర్మీడియట్ లేదా సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణతలై ఉండాలన్నారు. ఈ నెల 16 నుండి 29 వరకు దరఖాస్తు ఫారములు రూ.20 చెల్లించి పొందాలని, పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 30వ తేదీ లోపు ఇవ్వాలన్నారు. అతి తక్కువ ఫీజుతో సెంట్రల్ యూనివర్సిటీ డిగ్రీ పొందవచ్చన్నారు. జూలై మొదటి లేదా రెండో వారలలో విద్యార్థులకు అడ్మిషన్ల కౌన్సిలింగ్ ఉంటుందని, జూలై 17వ తేదీన తరగతులు ప్రారంభమ వుతాయన్నారు.

శిక్షణలో పాల్గొన్న హెచ్‌ఎంలు

సిబిఎస్ఇ సిలబస్‌పై హెచ్‌ఎంలకు శిక్షణ

యానాం నియోజకవర్గ పరిధిలోని 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని ప్రభుత్వ హై స్కూల్స్ లలో సిబిఎస్‌ఈ సిలబస్ అమలు చేసిన నేపథ్యంలో సోమవారం స్థానిక బిఆర్ సి హాలులో ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలల హెచ్‌ఎం లకు వెబ్ నార్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ తెలిపారు. శిక్షణలో ఎనిమిది ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు పాల్గొన్నారన్నారు.

డిసిఎల్‌ను బదిలీ చేయాలి

పేపర్ మిల్ యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారంటూ కలెక్టర్‌కు ఎఐటియుసి ఫిర్యాదు

ప్రజాశక్తి - కాకినాడ

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఆంధ్ర పేపర్ లిమిటెడ్ పరిశ్రమ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకుండా యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహ రిస్తున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ (డిసిఎల్) డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంటనే బదిలీ చేయాలని అతని అక్రమాలపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, కె.బాడకొండ తదితర నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందజేశారు ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ ఆంధ్ర పేపర్ మిల్ పాత గుర్తింపు సంఘం కాల పరిమితి 2019 డిసెంబర్‌తో ముగిసి పోయింద న్నారు. కాకినాడ డీసీఎల్ 2020 ఫిబ్రవరి లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభిం చారని మధు అన్నారు. ఓటర్ లిస్టు కూడా జారీ చేశారని అయితే కోవిడ్ కారణంతో ఎన్నికల ప్రక్రియ వాయిదా పడిందన్నారు. ఈ సందర్భంగా పాత గుర్తింపు సంఘం హైకోర్టులో ఎన్నికల నిలుపుదల కోసం రిట్ పిటిషన్ దాఖలు చేసిందని కోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకపోయినా దాదాపు మూడు సంవత్సరాలు జిల్లా కార్మిక శాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించకుండా యాజమాన్యానికి పాత గుర్తింపు సంఘానికి వత్తాసు పలుకుతున్నారని మధు కలెక్టర్ వివరించారు. కోర్టులో కేసు వేసిన సంఘమే 2023 మార్చి నెలలో కేసు విత్ డ్రా చేసుకున్న యాజమాన్యానికి తొత్తుగా ఉన్న డిసిఎల్ ఎన్నికలు జరుపకుండా ఏదో కుంటి సాకుతో కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఎనిమిది కార్మిక సంఘాలు పలుమార్లు కాకినాడ డిసిఎల్ కార్యాలయంలో సమావేశంలో కూర్చున్న ఏదో వంకతో వాయిదా వేస్తున్నారని డిసిఎల్ వైఖరి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా ఉందని మధు తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ పరిధిలో పనిచేస్తున్న డిసిఎల్ కాబట్టి ముందుగా ఆమెకు వినతిపత్రం ఇస్తున్నామని, అనంతరం కార్మిక శాఖ కమిషనర్ కలిసి ఆందోళన చేపడతామని మధు తెలిపారు

జిల్లా కలెక్టర్ ఆగ్రహం...

మధు చెప్పిన విషయాన్ని పూర్తిగా విన్న జిల్లా కలెక్టర్ డిసిఎల్ ను పిలవగానే ఆయన రాకపోవడంతో ఎసిఎల్ వచ్చారు. ఏరి మీ డిసిఎల్ అని అడిగితే ఆమె బదులిస్తూ కోర్టుకెళ్లారని చెప్పారు. జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యి సాయంత్రం కల్లా నా ఛాంబర్‌కి రావాలని పేపర్‌మిల్ విషయం చర్చించాలని లేకుంటే మెమో జారీ చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

కొమరగిరి లేఅవుట్లో ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - కాకినాడ, యు.కొత్తపల్లి

యు కొత్తపల్లి మండలం కొమరగిరి లేఅవుట్లో కొమరగిరి గ్రామ పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని గ్రామ మహిళలు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను కోరారు. గ్రామ సర్పంచ్ డాక్టర్ కండిపిల్లి సత్యశ్రీ, మాజీ ఎంపిటిసి కండిపిల్లి నూకరాజుల ఆధ్వర్యంలో మహిళలు కలెక్టరేట్ చేరుకుని కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నకాలనీ పేరిట కొమరగిరి గ్రామానికి చేర్చి సుమారు 350 ఎకరాలు లేఅవుట్ ఏర్పాటు చేసి 50వేల మంది కాకినాడ నగరానికి చెందిన పేద ప్రజలకు ఇంటి స్థలాలు మంజూరు చేశారని తెలిపారు. తమ గ్రామానికి సుమారు 287 మందికి అక్కడ ఇంటి స్థలాలు మంజూరు కాగా వారిలో 150మందికి మాత్రమే ఇచ్చారని మిగిలిన లబ్దిదారులకు ఇప్పటికీ స్థలాలు ఇవ్వలేదని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ స్థలాలు మెరక చేసి ఇస్తామన్నారని, ముందు స్థలాలు చూపిన తర్వాత చదును చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సత్యశ్రీ, నూక రాజులు తెలిపారు.

స్పందనలో డిసిఎల్ మీద ఫిర్యాదు చేస్తున్న తాటిపాక మధు

భూమిని అప్పగించండి

చంపేందుకు ప్రయత్నిస్తున్నారు రక్షణ కల్పించండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సొంత భూమిని కాపాడుకోవడం కోసం అందరు చుట్టూ తిరిగిన న్యాయం చేయడం లేదని, మా భూమిని మాకు అప్పగించాను అంటూ వేడుకుంటున్నా ఇది మీ భూమి కాదు.. ఇక్కడికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని, మాకు మీరే న్యాయం చేయాలంటూ సోమవారం స్పందనలో కాకినాడకు చెందిన పాట్నీడీ సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ నగర్ లో మూడువేల చదరపు గజాల స్థలాన్ని పూర్వపర ఆస్తి కాపాడుకుంటూ, 1962 లోనే రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆస్తి పన్ను కట్టుకుంటూ వస్తున్నామని, అయితే కబ్జాదారులు 2023 లో కాకినాడ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి భూమిని లాక్కు నేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, ఇది సివిల్ సమస్యని తహశీల్దార్ కలిసి పరిష్కరించుకోవాలని చెబితే అక్కడ కూడా వెళితే ఇది మీ భూమి కాదని అంటున్నారని కన్నీటి పర్యటమయ్యారు. ఎప్పటినుంచో స్థలానికి పన్నులు కట్టుకుంటూ కాపాడుకుంటూ వస్తున్నామని, అక్కడికి వస్తే తప్పుడు కేసులు పెట్టించి చంపేస్తామనిఓ మంత్రి అనుచరులు భయపెడుతున్నారనారు. స్పందన రెండోసారి ఫిర్యాదు చేస్తున్నామని, న్యాయం చేయాలని, లేకపోతే మాకు పరిష్కారమన్నారు.

ఆదిత్యలో ప్రశాంతంగా ఎపిఇఎపి సెట్ పరీక్ష

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మొదటి రోజు ఎపిఇఎపి సెట్-2023పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు క్యాంపస్ ఇన్‌చార్జ్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం నుంచి 19-5-2019 శుక్రవారం వరకు ఎంపిసి, స్ట్రీమ్, బై.పి.సి 22, 23 తేదీల్లో ఉదయం మధ్యాహ్నం జరిగే ఆన్ లైన్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు, ఏ ఇబ్బంది కలుగకుండా సిస్టమ్స్ సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఉదయం జరిగిన ఎపిఇఎపి సెట్-2023 పరీక్షలకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సెంటర్‌లో 170మందికి గాను 164మంది, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో 150మందికి గాను 145మంది, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో 90గాను 82మంది హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం పరీక్షలకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సెంటర్‌లో 170 మందికి గాను 165మంది ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో 150 కి గాను142మంది ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల 90 గాను86మంది హాజరైనట్లు తెలిపారు. టెస్ట్ సెంటర్ అడ్మిన్ గా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు ఎం.రాజబాబు,, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు టి.శ్రీనివాసులు, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు వీర ప్రసాద్‌లు పర్యవేక్షించారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డోలా సంజయ్, ఆదిరెడ్డి రమేష్‌లు ఆధ్వర్యంలో మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

అందరూ మెచ్చేలా సేవలందిస్తా...

టిడిపి ప్రత్తిపాడు ఇన్చార్జ్ సత్య ప్రభ

ప్రజాశక్తి - అన్నవరం

ప్రత్తిపాడు నియోజకవర్గం నాయకులకు, అక్కా, చెల్లెళ్ళకు, రాజా అభిమానులకు, ప్రజలకు తన భర్త, మీ అభిమాన నేత, దివంగత నేత వరుపుల రాజా హఠాన్మరణంతో ఆయన ఆశయ సాధన కోసమే మీ ముందుకు వస్తున్నానని ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ అన్నారు. సోమవారం సత్యప్రభ పెద్ద సంకలపూడి నియోజకవర్గంలోని పలు గ్రామాలు మీదుగా రాలిగా ప్రత్తిపాడు హైవే మీదుగా అభిమానులు అన్నవరం చేరుకున్నారు. తొలి పావంచాలి వద్ద సత్యదేవుని దర్శించుకున్నారు అనంతరం స్టేషన్ రోడ్లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యప్రభ అభిమానులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై మీ అందరి సూచనలు, సలహాలు తీసుకుని దివంగత నేత రాజా పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తానన్నారు. అందరూ మెచ్చేల సేవలందిస్తానని నన్ను ఆశీర్వదించండి కోరారు. ముందుగా సత్యప్రభ పెద్ద శంకర్లపూడిలోని రాజా స్వగృహంలో తొలుతగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించిన అనంతరం ప్రజాక్షేత్రంలోకి భారీ ర్యాలీ చేపట్టారు.

అన్నవరంలో మాట్లాడుతున్న వరుపుల సత్యప్రభ

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి కావడంతో పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ స్థానికంగా గల ఎన్టీఆర్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ముదునూరి మురళీ కష్ణంరాజు, పర్వత సురేష్, యాళ్ళ జగదీష్, జల్లిగంపల ప్రభాకరరావు, బుద్ధరాజు గోపిరాజు, వెన్నా శివ, కీర్తి సుభాష్, బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు, బద్ది రామకష్ణ, కొమ్ముల కన్నబాబు, అధిక సంఖ్యలో అన్నవరం టిడిపి నాయకులు ఎస్ మధుబాబు ఎం నరసయ్య ఆ శ్రీనివాసు కే లోవ దొర బి సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భంగా పెద్దాపురంలో ఎమ్మెల్యే నిమ్మకాయలు చిన రాజప్ప ఆధ్వర్యంలో సోమవారం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు ఇంటి వద్ద నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉత్సాహంగా కొనసాగింది. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు,టిడిపి నాయకులు రంది సత్యనారాయణ, కొత్తెం వెంకట శ్రీనివాసరావు, తూతిక రాజు,ఎలిశెట్టి నాని,కొరిపూరి రాజు, మొయిళ్ళ కృష్ణమూర్తి, గోపాలకృష్ణ, అరవింద కుమార్,నూనె రామారావు,కందుల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్ :** కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ సిటీ నియోజకవర్గం మెయిన్ రోడ్ టౌన్ హాల్ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు నగరంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, బచ్చుశేఖర్, అమన్ జైన్, నసింహదేవర విశ్వనాథం, గదుల సాయిబాబా, పంతాడు రాజు, ఓమ్మి బాలాజీ, బంగారు సత్యనారాయణ, అంబటి చిన్న, గుజ్జు లక్ష్మణరావు, గాది శివరామకష్ణ, ఎండి ఆన్సర్, జిలాని, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దాపురంలో ఎంఎల్ఎ చినరాజప్ప ఆధ్వర్యంలో పాదయాత్ర

హిజ్రాలకు గుర్తింపు కార్డులను అందజేస్తున్న కలెక్టర్ కృతిక

హిజ్రాలకు గుర్తింపు కార్డుల అందజేత

ప్రజాశక్తి - కాకినాడ

సోమవారం ఉదయం స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కృతికా శుక్లా ఎనిమిది మంది హిజ్రాలకులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ గుర్తింపు కార్డులను ఉపయోగించి హిజ్రాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు రైస్ కార్డు, పింఛను, బస్సు టికెట్‌లో రాయితీ, ఇంటి స్థలం మొదలైన వాటి లబ్ధి పొందుటకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

నేడు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హెచ్‌ఎంలను, అధికారులను కాకినాడ ఉప విద్యాశాఖాధికారి డానియేలు రాజు ఆదేశించారు. పెద్ద బ్రహ్మదేవం జడ్‌పి హై స్కూల్ లో చేపడుతున్న నాడు నేడు పనులను సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైస్కూల్లో మంజూరైన ఐదు తరగతి గదుల్లో ఒక తరగతి గది పూర్తి కావడం మరో రెండు గదులు నిర్మాణంలో ఉండడం గుర్తించారు .మిగతా అదనపు తరగతి గదులు పూర్తి చేయాలని ప్రభుత్వం మే31 నాటికి పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అదనపు తరగతుల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని ఆదేశించారు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలని సిఎస్‌సి సైట్‌లో పిడిఎఫ్ రూపంలో డౌన్లోడ్ చేసుకుని చూడడానికి రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటు చేసింది అని తెలిపారు. ఎంఇఒ వై శివరామకృష్ణయ్య, హెచ్‌ఎం డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వెండి శంఖచక్రాలు అధికారులకు అందజేస్తున్న దాతలు

సత్య దేవునికి శంఖు చక్రాల అందజేత

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామికి దాతలు ఇద్దరు వెండి శంఖచక్రాలు బహుకరించారు. సోమవారం రామచంద్రపురం చెందిన బొడ్డు శ్రీరామ్ సతీష్ మరియు మురారి చెందిన కాకర్ల శ్రీకాంత్ టేకు చెక్కపై ఆరు కేజీలు వెండి తో తాపడం చేయించిన శంఖు చక్రాలు దేవస్థానం అధికారులకు అందజేశారు. వీటిని స్వామి నిత్య కళ్యాణం, గ్రామోత్సవ సేవలకు వినియోగించాలని దాతలు కోరారు.

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ర్యాలిలో స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ర్యాలీ బిలాల్ మసీదులో విద్యార్థులకు నాలుగు రోజులు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె కార్యదర్శి వలియా, ఎస్ఐఒ రాష్ట్ర కార్యదర్శి జియావుర్ రెహ్మాన్, కన్వీనర్ సమీర్, ఎంపిజె కోనసీమ అధ్యక్షులు ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- ఐ.పోలవరం.

జి.వేమవరం పంచాయతీ పరిధిలో ఉన్న చిన్నకొడప, పెద్దకొడప గ్రామ ప్రజలకు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త కుంచే చినబాబు సోమవారం స్పందనలో కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం అందించారు. చినబాబు మాట్లాడుతూ రెండు గ్రామాల్లో ఓటర్లు నాలుగు కిలోమీటర్ల నడిచి వెళ్లి జి.వేమవరం హైస్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. హైస్కూల్ చుట్టూ బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటంతో దళితులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు.

మోటూరి దంపతుల మానవత్వం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం చిందాడగరువు ఎంపిటిసి సభ్యులు మోటూరి కనకదుర్గ, వెంకటేశ్వరరావు దంపతులు కలెక్టరేట్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి స్పందనకు వస్తున్న వారి దాహార్తిని తీరుస్తూ మానవత్వాన్ని చాటుతున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షులు లింగోలు పండు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంలో ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. మోటూరి దంపతులు సొంత ఖర్చులతో మజ్జిగ చలవేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. కొప్పుల నాగమానస, పనస బుజ్జి, ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రజలకు తాగునీటి అందించే విషయంలో ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. సోమ వారం మండలంలోని పలు గ్రామల్లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా జలజీవన్ మిషన్ ద్వారా వివిధ గ్రామాల్లో ట్యాంకులు నిర్మించి ఇంటింటికి తాగునీరు అందిస్తామన్నారు. పెనుమర్తిలో సుమారు రూ.59 లక్షలతో, పి వెంకటాపురంలో రూ.56 లక్షలతో, నేమం గ్రామం ఎల్విన్ పేటలో రూ.54 లక్షలతో జల్ జీవన్ మిషన్ లో నూతనంగా నిర్మించబోయే వాటర్ టాంక్‌ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసామని అన్నారు. రేపూరులో రూ.24.లక్షలతో శ్మశానవాటికకు సీసీ రోడ్డునిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ కన్నబాబు

తీరు మారకపోతే జరిమానా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఖాళీ స్థలాలను పరిరక్షించుకోని యజమానులు, చెత్తను స్థలాల్లో వేసే ప్రజల తీరు మారకపోతే తగిన చర్యలు తప్పవని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం అయన కాకినాడ గాంధీనగర్ 38వ డివిజన్ ప్రాంతంలో ఖాళీ స్థలాలను పరిశుభ్రం చేసే స్పెషల్ డ్రైవ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో చెత్తను వేయడం వల్ల అవి డంపింగ్ యార్డుల్లా మారి అక్కడ పందులు,, కుక్కలు చేరి అపరిశుభ్ర వాతావరణం కలిగిస్తున్నా యన్నారు. స్థానికులు కూడా అనేక రోగాల బారిన పడాల్సి వస్తోందన్నారు. ప్రజారోగ్యానికి భంగకరంగా మారే అవకాశం ఉన్న 765 స్థలాలను ఇప్పటికే గుర్తించి వాటిని పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. 40 మంది కార్మికులను ఓ వాహనాన్ని ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. వర్షాలు పడే లోపు ఆయా స్థలాలను పరిశుభ్రం చేయనున్నామన్నారు శుభ్రం చేసిన స్థలలో మళ్ళీ చెత్త వేస్తే వారికి జరిమానాలు విధించి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. పరిశుభ్రం చేసేందుకు అయ్యే ఖర్చును కూడా వారి నుంచి వసూలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పృథ్వీ చరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవివర్మ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి. మల్లవరం హైస్కూల్లో 1997 - 98లో పదో తరగతి పూర్తిచేసిన ఆ విద్యార్థులు 25 ఏళ్ల తరువాత సోమవారం పాఠశాలలో ఆత్మీయ వేదిక ద్వారా కలుసుకున్నారు. అప్పటి హెచ్.ఎం. ఇప్పటి విశ్రాంత ఎంఇఒ బండి సత్యనారాయణ, డి. అబ్బాయి మాస్టారు, సారథి, వెంకటేశ్వరి, చంద్రలీల, ప్రస్తుత హెచ్‌ఎం మోకా ఉమా తదితర ఉపాధ్యాయులను దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు బండి సత్యనారాయణ. అబ్బాయి మాస్టారు మాట్లాడుతూ అప్పటి విద్యార్థులు ఉపాధ్యాయులకు ఇచ్చిన గౌరవాన్ని, పి. మల్లవరం ప్రజల ఆదరణ మరచి పోలేమని అన్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండి ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉండడంతో బండి సత్యనారాయణ మాస్టారు 5 సబ్జెక్టులు చెప్పడాన్ని నేటికీ మరువలేకున్నామని విద్యార్థులంతా ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ వల్లే నేడు ఉన్నతులుగా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారగాలిగామని పూర్వ విద్యార్థు లంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు వస్త్ర దానం చేశారు. స్నేహితులందరూ రోజంతా పాఠశాలలో ఆటపాటలతో, తాము చదువుకున్న పాఠశాలను వారి పిల్లలకు చూపించారు.

నేడు కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశం

కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు. సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నూతన వేతన ఒప్పందం కోసం ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మండపేట, ఆలమూరు, కపిలేశ్వరం తదితర ప్రాంతాల్లో వున్న రైస్ మిల్లులో పనిచేస్తున్న జట్టు కార్మికులకు నూతన వేతన ఒప్పందం చేయాలంటూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. బోనస్, సర్వీసు గ్రాడ్యూటీ తదితర కార్మిక చట్టాలు అమలు చేయాలని, జట్టు కార్మికులకు నూతన వేతన ఒప్పందాన్ని జరిపించాలని నినదించారు. అనంతరం స్పందనలో విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న వేలాది మంది జట్టు కార్మికులకు కనీస వేతన చట్టం అమలు కావట్లేదన్నారు. తక్షణమే యాజమాన్యాలతో లేబర్ అధికారులు సంప్రదింపులు జరిపి నూతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకర్, కె.రాంబాబు, ఎస్.గంగరాజు, కె.సత్తిబాబు, జి.సూరిబాబు, నాగేశ్వరరావు, కె.సోమరాజు పాల్గొన్నారు.

ఎపిఒగా రాజబాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల ఉపాధి హామీ పథకం ఎపిఒ గా రాజబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఉప్పాడ కొత్తపల్లి మండల ఎపిఒ పనిచేస్తూ ఆయన బదిలీపై పెద్దాపురం వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

డాక్యుమెంట్లు పడిపోయినవి

వంక మంగాయమ్మ, భర్త: (లేటు) వీర్రాజు, రాజారత్నం థియేటర్ 5వ వీధి, శ్రీనగర్ కాలనీ, డో.నెం. 4-19-75సి, మండపేట, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అనువారు వారి ఆస్థి తాలూకా దస్తావేజు నెం. 2267/2004ను ఇంటి నుంచి జిరాక్సు సెంటరు స్థానిక కలువపువ్వు సెంటరుకు మోటారు సైకిల్‌పై వెళ్తున్న సమయంలో దారి మధ్యలో పోగొట్టుకున్నాను. కావున పై దస్తావేజులు ఎవరికైనా దొరికినచో పై అడ్రసు నందు గాని, మొబైల్ నెం. 85228 29666కు గాని తెలియపరచగలరు.

IN THE COURT OF THE 7th ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA

O.S. No. 1014 of 2022

Between :

CANARA BANK,
Nagamallithota, Kakinada
rep. by its Authorized Attorney ...Plaintiff

and

KUKKALA NAGA RAJU and ANOTHER ...Defendant

To,

D2 : Kukkala Sri Rama Raju
S/o. Simhadri Appanna, Aged 44 Yrs.
D.No. 1-148/1, Srinivasa Nagar,
Indrapalem, Kakinada.

In the above matter the plaintiff filed this suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **26-06-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L
ADVOCATES
KAKINADA. Cell: 9866191397